# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం 2-30 ని॥లకు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p.m. |
| బుధవారము | 9-30 to 9-45 a.m. |

**హిందీ — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము, గురువారము, శుక్రవారము | 9-00 to 9-15 p.m. |
| ఆదివారము | 1-30 to 1-45 p.m. |

**తమిళం — SATYA VAZHI**

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p.m. |
| గురువారము, శుక్రవారము | 6-45 to 7-00 p.m. |

**మళయాళం — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| మంగళవారము, శుక్రవారము | 3-45 to 4-00 p.m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి. తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :

**SATYA VANI**
P.O. Box 80
KAKINADA - 533 001

రాజా ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

క్రైస్తవ మాసపత్రిక

పోస్టు బాక్సు - 30, కాకినాడ - 533 001

ఎడిటర్ :
సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం

ంచిక 6 4 | నవంబరు 1985 | సంపుటి 4

## సంపాదకీయము

### విత్తువాని ఉపమానము

### *(The Parable of the Sower)*

యేసు శిష్యులకు తరుచు ఉపమానములు బోధించేవాడు. అందరు
ిన భౌతిక సంగతులను గైకొని వాటినుండి ఆత్మీయ పాఠములను
ప్పటయే ఉపమానము.

విత్తువాని ఉపమానమును మత్తయి 13:1-9 లో మనం చదువ
ము : "ఆ దినమందు యేసు ఇంటనుండి వెళ్ళి సముద్రతీరమున
ర్చుండెను. బహు జనసమూహములు తన యొద్దకు కూడివచ్చి
మున ఆయన దోనెయెక్కి కూర్చుండెను. ఆ జనులందరు దరిని నిలిచి
ండగా ఆయన వారిని చూచి చాల సంగతులను ఉపమానరీతిగా
ప్పెను. ఎట్లనగా - ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలువెళ్లెను.
డు విత్తుచుండగా కొన్ని విత్తనములు త్రోవప్రక్కను పడెను;
లు వచ్చి వాటిని మ్రింగివేసెను. కొన్ని చాల మన్ను లేని రాతి

నేలను పడెను: అక్కడ మన్ను లోతుగా ఉండనందున అవి వెంట
మొలిచెను గాని సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడి వేరు లే
దున ఎండిపోయెను. కొన్ని ముండ్లపొదలలో పడెను; ముండ్లపొద
ఎదిగి వాటిని అణచివేసెను. కొన్ని మంచినేలను పడి, ఒకటి నూ
తలుగాను, ఒకటి అరువదంతలుగాను, ఒకటి ముప్పదంతలుగాను ఫలి
చెను. చెవులు గలవాడు వినునుగాక అని చెప్పెను".

మత్తయి 13:18-23 యేసు విత్తువాని ఉపమాన భావము
చెప్పాడు: "విత్తువాని గూర్చిన ఉపమాన భావము వినుడి. ఎవ
నను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండ
దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తి
పోవును; త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే. రాతినేలను విత్తబ
వాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువా
అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంత కాలము నిలుచు
గాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగా
అభ్యంతరపడును. ముండ్లపొదలలో విత్తబడినవాడు వాక్యము వి
వాడే గాని ఐహిక విచారమును ధన మోసమును ఆ వాక్యము
అణచి వేయును గనుక వాడు నిష్ఫలుడగును. మంచి నేలను విత్తబ
వాడు వాక్యము విని గ్రహించువాడు; అట్టివాడు సఫలుడై యొక
నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగా
ఫలించుననెను".

ఈ ఉపమాన భావమునుబట్టి విత్తువాడు దేవుని వాక్యము
ఉపదేశించువాడు, బోధించువాడు. ఆ వాక్యము సాహిత్య
రేడియో, టీవీలద్వారా ఉపదేశింపబడవచ్చును. "మీరు సర్వలోక
నకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి" యని యేసు చెప్పా
(మార్కు 16:15). "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; విన
క్రీస్తునుగూర్చిన మాటవలన కలుగునని" పౌలు ప్రకటించాడు (రో

10:17). ఇక్కడ విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11). అది దేవుని రాజ్య విత్తనమనికూడ చెప్పబడినది. ఒకడు రక్షింపబడి ప్రభువు రాజ్యములో లేక సంఘములో సభ్యుడవ్వాలంటే అతడా వాక్యము నంగీకరించి దానికి లోబడాలి (మార్కు 16:16; అపో. కా. 2:47). ఒకని హృదయములో విత్తబడిన వాక్యము నెత్తికొనిపోవు దుష్టుడు అపవాది. తరువాత వాక్యమును వినుచున్న నాలుగు రకము లైన హృదయముగలవారిని క్రీస్తు నాలుగు రకములైన నేలలుగా వర్ణించాడు.

మొదట త్రోవప్రక్కన నుండు నేల యున్నది. యిది పొలము యొక్క అంచులలో మనకు కనబడతాది. త్రవ్వలేనట్టి, దున్నలేనట్టి భాగము కొంత యుంటాది. ఈ నేల గట్టిగా యుంటాది. అది విత్తన ములు నాటుటకు సిద్ధపరచబడిన స్థలము కాదు. విత్తువాడు విత్తుచుండగా కొన్ని ఈ నేలలో పడతాయి. అవి నేల పైభాగాన్నే యుంటాయి. పక్షులు రాగానే ఆవిత్తనములను కనుగొని వాటిని మ్రింగివేస్తాయి. ఈ నేల దేవుని వాక్యాన్ని చదువుటకు ఆసక్తి లేకనే రేడియోలో కొద్ది క్షణాలు రేడియో ప్రసంగము వినువారిని సూచించుచున్నది. వారొక సువార్త పత్రికను చూస్తారు, కొంతమట్టుకు చదువు తారు. దానిలో ఆసక్తి లేనందున దానిని ఒక ప్రక్కనపెట్టి ఇంకో దాన్ని ఎంచుకొంటారు. వారొక మిత్రునితో సువార్త కూటానికి వెళతారు గాని, విన్పించబడుచున్న ప్రసంగములో యేమీ ఆసక్తిని కలిగియుండరు. తత్ఫలితముగా వారు వాక్యమును పూర్తిగా మరచి పోతారు. ఇంకో మాటలో వారి హృదయములోనుండి అపవాది వాక్య మును ఎత్తికొనిపోవు విధానమిది. వారు నశించిపోయే యుంటారు. ఈ సందర్భాల్లో దేవుని వాక్యము వారి జీవితాలను మార్చునంతమట్టుకు వారు వాక్యమును వినలేదు, గ్రహించలేదు. వారు ఎన్నడు వాక్య మును వినలేనట్లే యుంటాది.

రెండు, రాతినేలవంటి ప్రదేశము. యేసు జీవించిన కాలమ్
వ్యవసాయం ఎక్కువ రాతిప్రదేశములో జరిగేది. దున్నుటకు
పంట పండించుటకు ఈ నేల చాల కష్టముగా యుండేది. అయితే
వాడు విత్తనములు విత్తుచుండగా కొన్ని రాతినేలను పడెవి.
పొలాన్నంతటినీ చూచునప్పుడది అంతా మంచి నేలవలెనే క
గాని, కొంత భాగంలో పైమట్టి అడుగుభాగమున రాళ్లుండేవి.
విత్తనములు విత్తబడినప్పుడు, రాతినేలను పడిన విత్తనములు
కెత్తుటకు సరిపడినంత మట్టి యుండేది, గాని సూర్యరశ్మి వలన
నేలలో తేమలేనందువలనను, వేరు లోతుగా వెళ్ల లేకపోయిన
వలనను ఆ మొక్కలు మాడి ఎండిపోవును. యిది దేవుని వాక్యము
విని, సంతోషముతో అంగీకరించి దానికి విధేయుడగు వానివలె ఈ
యున్నది; గాని కాలము గడుచుకొలది అతడనుకొనని విధముగ
స్యలు, హింసలు వచ్చునరికి, అతనికి దేవుని వాక్యములో సరిపడి
జ్ఞానం లేనందువలన అతడు నెమ్మదిగా దేవునినుండి జారిపోయి నా
పోతాడు. అట్లు జరగడం మనము తరుచు చూస్తూనే యున్నా
అది చాల విచారకరము. మనము ఆయనకు విధేయత చూపకము
శ్రమలను సహించుకోడానికి నిశ్చయించుకోవాలి.

మూడు, ముండ్లపొదల నడుమనున్న నేల యున్నది.
సాయపని జరిగే ప్రతిచోట ముండ్లపొదల సమస్యలను ఎదుర్కొన
యున్నది. అటువంటి నేలలో పడిన విత్తనములు మొలకెత్తిన
అవి పెరిగి పెద్దవి కాకముందు వాటిపైనున్న ముండ్లపొదలు,
పొదలు వాటిని అణచివేస్తాయి, గనుక అవి చస్తాయి. ఒకడు
వాక్యమును వినుటలో కూడ యిది సత్యము. అతడు సంతోషము
దేవుని వాక్యమును అంగీకరిస్తాడు, దానికి లోబడ్డాడు. అయితే
ఈ లోకస్థులవలె తాగకూడదు, మరియు అట్టి పనులు చేయకూ
గ్రహిస్తాడు. క్రైస్తవునివలె అతడు మిగతా వారితో మంచిమా

కలిగియుండాలని, సంఘూరాధనలకు అతడు హాజరు కావాలని, కానుకల నివ్వాలని, అతడు చేయునదంతటిలో క్రీస్తుకు నమ్మకముగా యుండాలని గ్రహిస్తాడు. ఈ బాధ్యతల భారమును అతడు తెలిసికొని అతడు క్రమముగా విశ్వాసమునుండి తొలగిపోతాడు, నిష్ఫలుడగుతాడు, అట్టి జీవితాన్ని జీవించుటకు అతనికి సమయము, శక్తి చాలదని అనుకొంటాడు అనేకులు తమ క్రైస్తవ జీవితాన్ని యిట్లే ఆరంభించి ముగించిన వారున్నారు. ఎవడును ఇద్దరు యజమానులకు సేవచేయలేడని క్రీస్తు బోధించాడు. గనుక మనము దేవునినా, లేక సాతానునా సేవించ నిశ్చయించుకోవాలి (మత్తయి 6:24). మరియు "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను" అని క్రీస్తు చెప్పాడు (లూకా 9:23).

నాలుగు, మంచినేల. వ్యవసాయకుడు ఇష్టపడే నేలయిది. విత్తనములు నాటుటకు మంచి నేలతో అతడు ఆశీర్వదింపబడ్డాడు. మంచి పంట పండించుటకు మంచినేల అవుసరం. అట్లే దేవుని వాక్యము ఒకనికి బోధింపబడినప్పుడు, అతడు మంచి మనస్తత్వముగలవాడై దానిని విని ధ్యానించి, సత్యమును దేవుని చిత్తమును గ్రహించి అతడు దేవునికి విధేయుడగును. కాని అంతటితోనే ఆగిపోడు. యోగ్యమైన మంచి మనస్సుగలవాడు గనుక దేవుని వాక్యజ్ఞానములోను, ఆయనకు సేవ చేయుటలోను అతడు అభివృద్ధి జెందును. అతని నమ్మకమైన జీవితము వలనను, చేసిన కృషివలనను అతని శక్తినిబట్టి ఫలములు ఫలించును. ప్రభువు తన పనిని జరిగించుటకు ఇట్టి రకమైన వానినిగూర్చి కనిపెట్టుచున్నాడు. ప్రభువు పని జరిగించుటకు సంఘము ఇట్టి విధమైన సభ్యుని కొరకు ఎదురు చూచును.

ఇప్పుడు చదువరులకు కొన్ని ప్రశ్నలు : నీవు ఏరకమైన నేలను సూచించుచున్నావు ? నీవు ఈ పత్రికను, మా పుస్తకాలను అంత

మాత్రమే చదువుచున్నావేమో, మా రేడియో కార్యక్రమా
అంతమాత్రమే వినుచున్నావేమో. నీవు చదివి, వినిన సత్యము
నీ జీవితములో మార్పు రాకముందు అపవాది వచ్చి నీ హృదయము
నుండి వాక్యమును ఎత్తుకొని పోవుచున్నాడేమో. లేదా,
సత్యాన్ని గ్రహించి దానికి లోబడాలని అనుకొనుచున్నావు గా
పని చేయడానికి ఇంకా బోలెడంత సమయం ఉందని అనుకొనుచున్నా
అయితే ఆ సమయంలో అపవాది కూడ పనిచేయుచున్నాడు.
ఏమైనా జరుగవచ్చును. అపవాది అబద్ధ బోధకునివలె నీయొద్దకు
చ్చును, లేదా అబద్ధ బోధకునితో నిండిన సాహిత్యాన్ని నీ కందిం
వచ్చును. అప్పుడు నీవు గజిబిజి చేయబడి, పెడత్రోవను పట్టించ
దేవునినుండి దూరమైపోతావు. క్రైస్తవ జీవిత బాధ్యతను నెరవే
డానికి నీ విశ్వాసము బలమైనది కాదేమో. లేదా క్రైస్తవు
కాడానికి నీవు ఈ లోకాన్ని ఇంకా ఎక్కువ ప్రేమించుచున్నావేమో
నీవు మంచి మనస్సుకలిగి, అన్నిటికంటె ముఖ్యముగా దేవుని చిత్త
తెలిసికొని ఆయనకు లోబడి క్రైస్తవుడవు, క్రీస్తు సంఘసభ్యు
ఆయనకు ఫలములు ఫలిస్తావని నాప్రార్థన. అప్పుడు మాత్రమే దేవు
కోరు వ్యక్తిగా నీవు తయారుకాగలవు. గనుక నీవు ఇప్పుడే ప్రభు
లోబడాలని హెచ్చరించుచున్నాను. "మీరు వినువారు మాత్ర
యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకార
ప్రవర్తించువారునై యుండుడి". కాబట్టి మేలైనది చేయనెరిగి
ఆలాగు చేయనివానికి పాపము కలుగును" (యాకోబు 1:22; 4:17)

---

## క్రైస్తవుడు

*(Christian)*

(గత సంచిక తరువాయి)

క్రైస్తవుడనగా క్రీస్తులో యున్నవాడు, రక్షించబడినవా

మార్చబడినవాడు, స్వయంగా నిశ్చయించుకొన్నవాడు, సువార్తకు విధేయుడైనవాడని గత సంచికలో తెలుసుకొన్నాం. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది క్రీస్తును ధరించుకొని క్రైస్తవుడవుతాడని గమనించాం. తరువాత, క్రైస్తవుడైనవాడు క్రీస్తుకొరకు శ్రమలను సహించువాడని తెలుసుకొందము.

## శ్రమలను సహించువాడు

అపొ. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు: "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక ఆ పేరునుబట్టియే దేవుని మహిమపరచవలెను" (1 పేతురు 4:16). క్రైస్తవ జీవితము క్రీస్తుకొరకు శ్రమ లనుభవించే జీవితమై యున్నది (Being a Christian is a Challenge to suffer for Christ).

యూదుల ప్రధాన యాజకుడు, పెద్దలు క్రీస్తు నామమును ప్రకటించుచున్నందుకు అపొస్తలులను బంధించి, పిలిపించి "యేసు నామమునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదలచేసిరి. ఆ నామముకొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయి ప్రతిదినము దేవాలయములోను, ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపొ. కా. 5:40-42).

అపొ. పౌలు, "ఆయన శ్రమములలో పాలివాడనగుట యెట్టిదో ఎరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను" అని చెప్పాడు (ఫిలిప్పీ 3:11). అపొ. పౌలు పడిన శ్రమ లెట్టివో 2 కొరింథీ 11:23-33 లో మనము చూడగలము.

## శోధనలను జయించువాడు

క్రైస్తవ్యము లాభసాటికొరకైనది కాదు. లోకములో మీకు శ్రమ కలుగునని క్రీస్తు చెప్పాడు (యోహాను 16:33). "అయినను

ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నానని" ఆయన చెప్పాడు. క్రీస్తు నామమువలన శ్రమలు సంభవిస్తే క్రైస్తవుడు వాటిని సహించాలి, జయించాలి. "శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించు వారికి వాగ్దానముచేసిన జీవ కిరీటము పొందును" (యాకోబు 1:12). "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; పది దినములు శ్రమకలుగును, మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను" (ప్రక 2:10).

క్రీస్తును వెంబడించువాడు తన్నుతాను ఉపేక్షించుకొని ప్రతి దినము తన సిలువ నెత్తుకొని ఆయనను వెంబడించాలి (లూకా 9:23). క్రైస్తవ్యము చాల ఖరీదైనది. చవుకబారు క్రైస్తవ్యము క్రీస్తుకు విరోధమైనది. ఆదిమ క్రైస్తవులు తమ ప్రాణములను సయితము క్రీస్తు నామముకొరకు సమర్పించారు.

- స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపారు. స్తెఫను అనగా కిరీటము. అతడు మొదటి హతసాక్షి యాయెను.
- పేతురును తలక్రిందులుగా సిలువవేసి చంపారు.
- పౌలును గండ్రగొడ్డలితో తలనరికి చంపారు.
- బర్తొలొమయిని చర్మము ఊడదీసి చంపారు.
- తోమాను బాణముతో కొట్టి చంపారు.
- మత్తయిని ఖడ్గముతో చంపారు.
- మార్కును ముక్కలు ముక్కలు కోసి చంపారు.
- లూకాను ఉరివేసి చంపిరి.
- యాకోబు (సంఘ పెద్దను) గోపురముపైనుండి తలక్రిందులుగా త్రోసి చంపారు.

రోమా సామ్రాజ్యములో నీరో కాలమున క్రైస్తవులను నానా విధములైన చిత్రహింసలు పాలుచేసి చంపారు. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాకపోయినను వారు తమ కిరీటములను ధరించుటకు కొనిపోబడిరి (హెబ్రీ 11:39).

క్రైస్తవులను ఈనాడు కూడ సాతానుడు చాల చిక్కులలో పెట్టుచున్నందున కొందరు ఆ పేరు మార్చుకొని వెనుకంజ వేయుచున్నారు. క్రైస్తవుడు అను దేవుడిచ్చిన పేరుకు మరింకేదో తగిలించి అపవాది దేవుని సంకల్పమును పాడుచేయ జూచుచున్నాడు. క్రొత్త నిబంధనలో క్రైస్తవులను మాత్రమే మనము చూస్తాము గాని వివిధ రకములైన 'క్రైస్తవులను' కాదు. క్రైస్తవుడను పేరు దేవుడు క్రీస్తునందు రక్షించబడిన వారికిచ్చిన శ్రేష్ఠమైన పేరు. ఆ పేరునుబట్టియే మనము దేవుని మహిమపరచెదము గాక.

—P. ప్రకాశం, హైదరాబాదు.

---

## శ్రమలలో ఆదరణ

శ్రమలలో ఉన్నవారికి ఆదరణను, దుఃఖములో ఉన్నవారికి ఓదార్పును, చీకటిలో నున్నవారికి వెలుగును, నశించిపోవువారికి రక్షణను కలుగజేయునది దేవుని వాక్యము. "మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు" (కీర్త 118:8, 9). ప్రభువు నమ్మతగినవాడు గనుక ఆయన మాట నమ్మతగినది. "దేనిని గూర్చియు చింతపడకుడి" అని ఫిలిప్పీ 4:6లో పరిశుద్ధాత్ముడు మానవులను హెచ్చరించుచున్నాడు.

మానవునికి శారీరకమైన, మానసికమైన [illegible] సమస్యలు ఏర్పడినపుడు ఆ సమస్యలను [illegible]

మంచి మార్గము వాక్యపఠనము మరియు ఆ వాక్యమునకు విధేయత చూపుట మాత్రమే. దేవుని నమ్మినవారికి ఆయన గొప్ప ఆదరణను అనుగ్రహించుచున్నాడు. "సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును, యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయుండదు" (కీర్త 34:10). "యెహోవాయే నీతిమంతులకు రక్షణాధారము. బాధ కలుగునప్పుడు ఆయనే వారికి ఆశ్రయ దుర్గము" (కీర్త 37:39).

దావీదు తనకు కలిగిన ఆదరణను చక్కని పదజాలముతో వివరించాడు. "ఆయనే నాకు ఆశ్రయము నాకోట నేను నమ్ముకొను నా దేవుడని యెహోవాను గూర్చి చెప్పుచున్నాను" (కీర్త 91:2). ఆదరణను, ఆశ్చర్యమును కలిగించు వాక్యభాగము కీర్త 119:71 నందు మనము చదువగలము. "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమ నొందియుండుట నాకు మేలాయెను".

23వ కీర్తనయందు వ్రాయబడిన వాక్యభాగములు ధ్యానించినపుడు అందలి మర్మములు మనము గ్రహించగలము. దావీదు తన చిన్నతనములో గొర్రెల కాపరిగా నుండుటవలన కాపరికి గొర్రెలకు మధ్యగల సంబంధమును బాగుగా ఎరిగినవాడు. "మనము ఆయన ప్రజలము. ఆయన మేపు గొర్రెలము" అని 100వ కీర్తన 3వ వచనము నందు చెప్పుచున్నాడు. "మంచి కాపరి గొర్రెలకొరకు తన ప్రాణము పెట్టును. జీతగాడు గొర్రెలకాపరి కాడు గనుక గొర్రెలు తనవి కానందున తోడేలు వచ్చుట చూచి గొర్రెలను విడచిపెట్టి పారిపోవును. తోడేలు ఆ గొర్రెలను పట్టి చెదరగొట్టును. జీతగాడు జీతగాడే గనుక గొర్రెలను లక్ష్యముచేయక పారిపోవును. నేను గొర్రెల మంచి కాపరిని" (యోహా 10:12-14). దావీదు గొర్రెలను కాయుచుండగ సింహమును ఎలుగుబంటియును వచ్చి మందలోనుండి ఒక గొర్రెపిల్లను ఎత్తికొని పోవుచుండగ దానిని తరిమి చంపి దాని నోటనుండి గొర్రెను విడిపించెను అది ఆయన మీదికిరాగా దాని గడ్డము పట్టుకొని దాని కొట్టి చంపెను

(1 సమూ 17:34-35). దావీదు మందకు కాపరిగా ఉన్నపుడు గొఱ్ఱెలు స్వేచ్ఛా సంతోషముతో భయము లేకుండా సంచరించెను. ఎందుచేత యనగా ఎంత క్రూర మృగమునైనను ఎదుర్కొనగలిగిన కాపరి వాటి కుండెను.

"యెహోవా నా కాపరి. నాకు లేమి కలుగదు." (కీర్త 23:1). సర్వశక్తిమంతుడైన దేవుడు తనకు కాపరిగా ఉన్నపుడు నాకు లేమి కలుగదని చెప్పెను. "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను" (కీర్త 23:4). దావీదుకున్న ధైర్యము, ఆదరణ దేవునిద్వారా కలిగినది మాత్రమే: "నీదుడ్డుకర్రయు నీదండమును నన్ను ఆదరించును" (కీర్త 23:4). గొఱ్ఱెలకాపరి మందను కాయునపుడు అతనికి ఒక దుడ్డుకర్ర, దండము అవసరము. దుడ్డుకర్ర గొఱ్ఱెలను శిక్షించుటకు లేదా దండించుటకు ఉపయోగించునది. దుడ్డుకర్ర గొఱ్ఱెలను ఎట్లు ఆదరించును?

గొఱ్ఱెలు దారి తప్పినపుడు, శత్రువుండు ప్రదేశమునకు గొఱ్ఱెలు పరుగెత్తుచున్నపుడు కాపరి వాటిని దండించి వాటి దారి మరల్చును. తద్వారా శత్రువు బారినుండి వాటిని రక్షించును. దీనిని బట్టి దుడ్డుకర్రయు దండమును తప్పనిసరిగా గొఱ్ఱెలను ఆదరించును.

దావీదు పాపము చేసినపుడు దేవుడు అతనిని శిక్షించెను. అతడు తన పాపమును ఒప్పుకొని విడిచిపెట్టి కనికరమును పొందెను. దేవుడు దావీదును శిక్షించి కనికరించెను.

23వ కీర్తన మనకు గొప్ప ఆదరణను కలిగించు వాక్యభాగమై యున్నది. శ్రమలలో మానవునికి ఆదరణ కలిగించునది సత్యవాక్కు. అదే దేవుని వాక్కు.

—E.K.V. ప్రసాదరావు, చెయ్యేరు.

# గుణవతియైన స్త్రీ
## (A Virtuous Woman)

అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్రను కలుగజేసి అతడు నిద్రించినపుడు అతని ప్రక్కటెముకలలో ఒకదానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదామునుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొనివచ్చెను. అప్పుడు ఆదాము ఇట్లనెను :-

నా ఎముకలలో ఎముక, నా మాంసములో మాంసము ఇది. నరునిలోనుండి తీయబడినది గనుక నారి అనబడును (ఆది 2:21-23).

గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అది ముత్యమువంటి అమూల్యమైనది. ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మిక యుంచును. అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు. ఆమె తాను బ్రతుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు. అతడు యెహోవావలన అనుగ్రహం పొందినవాడు గనుక ఆమె అతనికి యెహోవావలన దానము చేయబడెను (సామెత 31:10-11, 18:22, 19:14).

జీవితంలో ఇటు కుటుంబమునకు అటు లోకమునకు ఆమె అనుగుణముగా నడుచుకొనును. సంసారములో కలిగే సమస్యల విషయమై భర్తను బాధించక, వాటిని ఎదుర్కొనుటలో గొప్ప సహనము కలిగి, అతనికి సాటియైన సహాయంగా ఉంటుంది. భర్త, పిల్లలఎడల ప్రేమ కలిగి ఉన్నంతలో తన కుటుంబమును చక్కపరచుకొని, సుఖంలో పొంగిపోక, కష్టాలలో కృంగిపోక, రాబోవుకాలము (భవిష్యత్తు) విషయమై నిర్భయముగా ఉంటుంది (సామెత 31:25).

లోకస్థులలో గయ్యాళివలె, జగడగొండివలె జగడాలలో

పాల్గొనక, జ్ఞానముకలిగి తన నోరు తెరచి కృపగల ఉపదేశమును ఆమె బోధించును. (సామెత 31:26).

మేలు చేయుటలో వెనుకాడదు. దీనులకు తన చెయ్యి, దరిద్రులకు తన చేతులు చూపును. మరి విశేషముగా విశ్వాస గృహము నకు చేరినవారి ఎడల మేలుచేయుటలో ఆమెకు ఆమెయే సాటి (సామెత 31:20, గలతీ 6:10).

కొందరు వెలుపటి అలంకారమునకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. అట్లుండుటవలన కొన్నిసార్లు కొన్ని ఇబ్బందులకు గురికావలసి వస్తాది. స్త్రీలపై ప్రతిచోట జరిగే అనేక సంఘటనలు మనం వింటు న్నాము. చదువుచున్నాము. అంతేగాక ఈ విషయమై ఇంట్లో భర్తను వేధించుటకూడా జరుగుచున్నవి. అలంకరణ ఉండుట మంచిదే అయితే తగుమాత్రముతో సరిపెట్టుకొంటే ఏ ఇబ్బంది ఉండదు. అలంకరణ సౌశీల్యమునకు, ఘనతకు ప్రాముఖ్యమైనది కాదు. అది కేవలము పరిశుభ్రతకు మాత్రమే.

అందము మోసకరము. సౌందర్యము వ్యర్థము. (సామెత 31:30). సౌందర్యంగల స్త్రీ నగతోను, సౌశీల్యంగల స్త్రీ సంపదతోను సమానం. వివేకములేని సుందర స్త్రీ పందిముక్కుననున్న బంగారు కమ్మి వంటిది (సామెత 11:22).

స్త్రీలు అణుకవ, స్వస్థబుద్ధి గలవారై యుండి, వెలుపటి అలంకారమును అలంకారముగా భావించక, దైవభక్తి గలవారమను స్త్రీలకు తగినట్టుగా సత్ క్రియలతోను, సాధువైనట్టియు, మృదువై నట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారముగా నుండవలెను. ఇది దేవుని దృష్టికి మిగుల విలువగలది. అంతేగాక తమ స్వపురుషులకు లోబడి యుండుట పరిశుద్ధ స్త్రీలకు అలంకరణమై యున్నది. ఇది మనుష్యులు మెచ్చుకొనదగినది (1 తిమోతి 2:9, 10, 1 పేతురు 3:3-5).

అవిశ్వాసి లేక చెడు అలవాట్లు కల్గిన భర్తను తన సత్ ప్రవర్తనద్వారా, సన్మార్గమునకు మరలునట్లు విధేయతకల్గి నడుచుకుంటుంది. గాని భర్తతో రోజూ పోట్లపెట్టి, అతని చెడు క్రియలను బట్టబయలు చేయదు (1 పేతురు 3:1, తీతు 2:5).

తన పిల్లలను ప్రభువుయొక్క శిక్షలోను, బోధలోను పెంచును. తన కుటుంబము దీప స్తంభముపై పెట్టిన దీపమువలె ఉండునట్లు, అన్ని విషయములలో మాదిరికరమైన జీవితము జీవించునట్లు సరిదిద్ది, ప్రభువుకు మహిమ తెచ్చును.

ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు. చాలామంది కుమార్తెలు పతివ్రతా ధర్మమును అనుసరించి యున్నారు గాని వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును (సామెత 31:29). గర్వము ఏమాత్రము ఆమెయందు కన్పడదు. తన మునుపటి సత్ ప్రవర్తనకంటె వెనుకటి సత్ ప్రవర్తన మరీ ఎక్కువని ఆమె క్రియలు ఆమెను కొనియాడును.

యెహోవాయందు భయభక్తులుకల్గిన స్త్రీ ఈ విధముగా నడచి, కొనియాడబడును.

—రెడ్డిబాబు సబ్బతి, నూతిరామన్న పాలెం.

---

## అన్య భాషలు

1. ధర్మశాస్త్రము:-అన్యభాషలు మాటలాడు జనుల ద్వారాను పరజనుల పెదవులద్వారాను, ఈ జనులతో మాటలాడుదును; అప్పటికైననూ వారు నా మాట వినకపోదురు (1 కొరిం 14:21).

2. యేసుక్రీస్తు : నమ్మినవారివలన ఈ సూచకక్రియలు కనబడును......క్రొత్త భాషలు మాట్లాడుదురు (మార్కు 16:17).

కి. పరి. పౌలు: లోకమందు ఎన్నో విధములగు భాషలున్నను వాటిలో ఒకటైనను స్పష్టముకానిదై యుండదు (1 కొరిం 14:10).

పై వచనములయొక్క నెరవేర్పు అపొస్తలులపై పరిశుద్ధాత్మ దిగినపుడు ప్రారంభమాయెను అని అ.కా. 2వ అధ్యాయము ఆరంభ వచనములు చదువుటవలన తెలియుచున్నది.

ఆ దినమందు ఆకాశము క్రిందనున్న సమస్త జనులలోనుండి వచ్చిన భక్తిగల యూదులు అక్కడ ఉండిరి. వారు ఆయా భాషలు మాట్లాడు ప్రజలమధ్య పుట్టిపెరిగినవారు.

ఇట్టి పలువిధ భాషలు మాట్లాడువారికి, గ్రీకుభాష మాట్లాడే అపొస్తలులు దేవుని గొప్ప కార్యములు వివరించి ఎట్లు చెప్పగలరు? నిజమునకు వారన్ని భాషలు నేర్వలేదు. అయితే అందరి భాషలు ఎరిగిన దేవుడే పరిశుద్ధాత్మద్వారా అపొస్తలులలోనుండి వారివారి భాషలలో మాట్లాడెను. గలిలయ రాష్ట్రవాసులైన అపొస్తలులు ఎన్నడు నేర్వలేని ఎరుగని భాషలు మాట్లాడుట చూచుచూ వినుచూ ఉన్న యూదులు విభ్రాంతి పడిరి.

## భాషలయొక్క అవసరత ఏమి ?

ప్రతివాడు తాను పుట్టిన దేశభాషనుమాత్రమే తెలిసినవాడై యున్నందున, అన్యభాషలు మాటలాడు జనులద్వారా పరజనుల పెదవులద్వారా దేవుని గొప్ప కార్యములను దేవుడు వివరించెను.

అందుచే, ఒక్క భాష, ఒక్క ప్రాంతము, ఒక్క దేశస్థులు కాని పలువిధ జనులు ఒక్క దినమందు, ఒక్క సమయములో, ఒక్క విశ్వాసముగలవారై, ఒక్క ప్రభువుకు లోబడి, ఒక్క బాప్తిస్మము పొంది, ఒక్క సంఘముగా చేర్చబడిరి. పరిశుద్ధాత్మవలన వారు మాట్లాడిన అన్యభాషలు ఇతరులు గ్రహించగలిగిరా? అవును, వారు మాట్లాడే అన్యభాషలు వినుచున్న ఇతరులు ఏమనిరి?

1. ప్రతి మనుష్యుడు తనతన స్వభాషతో వారు మాటలా డుట విని కలవరపడిరి.

2. మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశభాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే; ఇదేమి?

3. వీరు మానవభాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి.

4. ...ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు, దేవుని ఘనపరచుచుండగా వినిరి (అపొ. కా. 2:7-11).

మనుష్యుడు ఎవడును గ్రహింపడని 1 కొరింధీ 14:2లో వ్రాయబడియున్న దేమి?

అదే అధ్యాయములో 6వ వచనము చదవండి. ఆ సంఘములోనున్న మనుష్యుడెవడు గ్రహింపలేని భాష, నీవు మాట్లాడ గోరితే దేవునితో మాట్లాడుకొనవచ్చును.

ఇంగ్లీషు మాట్లాడగలిగిన వ్యక్తి తెలుగుభాష మాత్రం మాట్లాడగలిగిన సంఘములో ఉండినయెడల వాడు ఇంగ్లీషులో తెలుగు వారికి బోధింప మొదలుపెట్టక వాడు దేవునితో మాట్లాడుకొన వచ్చును. దేవునికి అన్ని భాషలు వచ్చును. అర్థము చెప్పువాడున్న యెడల సంఘముతో మాట్లాడవచ్చును. 1 కొరింధీ 14వ అధ్యాయం అంతా పూర్తిగా చదివి సత్యము గ్రహించండి.

దేవుడు పరిశుద్ధాత్మద్వారా ఈ కాలమందు కూడా మనలో ఉండి అన్యభాషలు మాటాడుట లేదా?

లేదు, ఎందుకనగా దేవుని అద్భుత కార్యములలో అన్య భాషలు మాట్లాడుట ఒక భాగము మాత్రమే.

1. క్రొత్త భాషలు మాట్లాడుట.

2. పాములను ఎత్తి పట్టుకొనుట.

3. విషము త్రాగినను చావకుండుట.

4. చనిపోయినవాని బ్రతికించుట.

5. రోగులమీద చేతులుంచగా వారు వెంటనే స్వస్థత పొందారు.

6. భవిష్యత్ విషయములను ప్రవచించుట.

7. ఆత్మలను వివేచించుట.

8. అన్యభాషలకు అర్థము చెప్పుట మొదలగు ఇట్టి అద్భుత కార్యములు సంఘములో జరుగుచుండెను. అవి ఎప్పటివరకు జరుగుచూ వచ్చెను?

సంఘము స్థాపింపబడిన మొదటిరోజుల్లో సంఘసభ్యులు తమ ఇండ్లను, భూములను ఆస్తులను అమ్మి అపొస్తలుల పాదములయొద్ద పెట్టుచు అందరు సమిష్టిగా తినుచుండిరి.

సంఘము పెద్దదైనప్పుడు ఇట్టి బాల్యదశ మారిపోయెను. ఆలాగే దేవుని క్రొత్త నిబంధన వాక్యము గ్రంథముగ వ్రాయబడక మునుపు వాక్యము స్థిరపరచుటకొరకు పైన పేర్కొనిన అద్భుతములు సంఘములో క్రియాసాధకములై యుండెను.

సంపూర్ణమైయున్న దేవుని చిత్తము అద్భుత రీతిగా దర్శనములు, ప్రత్యక్షతలు ప్రవచనములుద్వారా బయలుపర్చి క్రొత్త నిబంధన గ్రంథముగా వ్రాయబడిన పిమ్మట భాషలు మొదలగు అద్భుతములన్నియు ఆగిపోయెను (1 కొరి 13:8).

వ్రాయబడియున్న 27 పుస్తకములు గలిగిన క్రొత్త నిబంధన గ్రంథమునుండి మాత్రమే దేవుని చిత్తమును గ్రహించుకొనగలము. అయితే ఇప్పటికిని దర్శనములు కలుగుచున్నవి. భాషలు మాట్లాడుచున్నాము, ప్రవచించుచున్నాము, అద్భుతములు చేయుచున్నాము, స్వస్థతవరములు పొందితిమి అనుచున్నవారంతా అబద్ధికులును వేషధారులునై యున్నారు. వారు తమ్మునుతామే మోసపుచ్చుకొనుచూ ఇతరులను మోసగించుచున్నారు.

## నేడు భాషలు మాట్లాడేవారి సంగతి ఎట్లున్నది?

1. వారు పరిశుద్ధాత్మ వరములుగల వారమనియు ఆత్మ పూర్ణులమనియూ చెప్పుకొనుచు గొప్ప ప్రసంగీకులుగా దేశ విదేశ పర్యటనలు చేయుదురు. వారు వెళ్లే ప్రతీదేశమందును ఆ దేశ ప్రజలు మాట్లాడే భాషలో ఈ ఆత్మపూర్ణులు మాట్లాడను లేరు, అర్థమూ చెప్ప లేరు. ఈ ఆత్మపూర్ణులలో ఉన్న పరిశుద్ధాత్మకు ఆ దేశభాష తెలి యకనే వారు తర్జుమా చేయగలిగిన విద్యావంతులను పట్టుకొని ఉపయోగించుకొను చున్నారు.

ఉ॥ అమెరికానుండి మన ఆంధ్రాకు వచ్చుచున ఆత్మవరములు గల ఆత్మపురుషులెవరైనా అద్భుతరీతిగా తెలుగులో దేవుని గొప్ప కార్యములను వివరించగలుగుచున్నారా? లేదు, లేదు ముమ్మాటి లేదు. ఎందువల్ల? పరిశుద్ధాత్మ యొక్క అద్భుతవరములు ఆగిపోయెను.

ప్రశ్న :

అబద్దముగా ఆత్మపూర్ణులము, పరిశుద్ధాత్మ వరములు గలవారము నాకు స్వస్థతా వరమున్నది, నాకు చాలా వరములున్నవి అని చెప్పు కొనుచు జనములను మోసగించు వీరిని తెలిసికొని, సంఘము జాగ్ర పడు నిమిత్తము ఏమైన హెచ్చరికలను దేవుడు ఇచ్చెనా ? గొప్ప హెచ్చరిక ఇచ్చెను. తోడేలు గొర్రెచర్మము ధరించినరీతిగా అబద్ధ కులు, యేసుక్రీస్తు సేవకులమని చెప్పుకొంటువచ్చి మోసం చేస్తారు జాగ్రత్తగా ఉండండి అని కొ॥ని॥ గ్రంథములోగల 27 పుస్తకము లోను వ్రాయించి ఇచ్చెను. వారిని ఎట్లు తెలిసికొనగలము? వా క్రియలు, బోధలు, వ్రాయబడియున్న క్రొత్త నిబంధన గ్రంథముతో సరిపోల్చి చూచుకొనవలెను.

—పాల్ గూటం, గొల్లవిల్లి

నేనేల క్రీస్తు సంఘసభ్యుడనై తిని ?-5

# నామములో అది లేఖనార్థమైనది

## (It is Scriptural in Name)

## నామములో యేమైనా యున్నదా ?

నామములో యేమీ లేదనే భావం జనసమ్మతమైన సిద్ధాంతముగా ప్రబలియున్నది. అది లేఖనములను బట్టిగాని జ్ఞానయుక్తముగా గాని సరియైనదికాదు.

1. పేరులో ఎంత ఉన్నందంటే దేవుడు ఆదాము హవ్వలకు పేర్లు పెట్టాడు. దేవుడు "వారిని సృజించి, వారు సృజింపబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను" (ఆది 5:2). పేరులో ఏదో ఉండి యుండాలి; లేకపోతే దేవుడు వారికి పేరు పెట్టకపోను.

2. పేరులో యేమీ లేకపోతే దేవుడు అబ్రాము పేరును అబ్రాహాముగను శారాయి పేరును శారాగను ఎందుకు మార్చాడో వివరించుము? (ఆది 17:5,15). పేరులో ఎంతో యున్నది గనుక దేవుడు వారి పేరును మార్చాడు.

3. పేరులో ఎంతో ప్రాముఖ్యత యున్నది గనుకనే దేవుడు యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు (ఆది 32:27, 28). పేరులో యేమీ లేదనడం దేవుని జ్ఞానాన్ని శంకించడమే గాక ఆయన పనికిరాని తెలివితక్కువ క్రియలు చేస్తాడని నిందించడమౌతాది.

4. విభజనలు కల్పించే మానవ కల్పిత నామములను పౌలు ఖండిస్తూ ఇట్లు ప్రశ్నించాడు: "క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా?" (1. కొరింథీ 1:13). అట్లయినప్పుడు పౌలు నామాన్ని గాని మరింకొకరి నామాన్ని గాని ఎందుకు పెట్టుకోవాలి? పౌలు ఇట్లు చెప్పాడు: "నా నామమున మీరు బాప్తిస్మము పొందితి

రని యెవరైన చెప్పకుండునట్లు, క్రిస్పునకును గాయియుకును తప్ప మరి యెవరికిని నేను బాప్తిస్మమియ్యలేదు; అందుకై దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను" (1 కొరి 1:14, 15). పేరులో యేమీ లేకపోతే మతసంబంధముగా మానవ నామములను ధరించుకొనడాన్ని పౌలు ఎందుకు ఖండించాడు?

5. పేరులో ఎంత అర్థమున్నదంటే మానవులు తమ పెంపుడు కుక్కలకు 'ఫిడో', 'సేటన్' అని, గాడిదలకు 'రెబెల్' 'లూసిఫర్' అని పేర్లు పెట్టి తమ కుమారులకు యాకోబు, యోహానులని పేర్లు పెడతారు. పేరులో యేమీ లేకపోతే ఈ క్రమాన్ని తారుమారు చేసి తమ కుమారులను లూసిఫర్, సేటన్ అని ఎందుకు పిలువరు?

6. పేరులో యేమీ లేకపోతే ఒక మంచి భారతీయుడిని ఇస్కరియోతు యూదా యని, లేదా ద్రోహి యని పిలిస్తే ఏలాగుటాది? లేదా ఒక మంచివాడిని అబద్ధికుడని, నేరస్థుడని పిలిస్తే? నిజానికి పేరులో ఏదో కొంత యుందని గ్రహించడానికి నీకు ఎక్కువ కాలం పట్టదు.

## II సంఘము పిలువబడిన రీతి

సంఘమునకొక ప్రత్యేక నామము లేదు గాని అది కొన్ని ప్రాముఖ్య నామకరణములతో సంబోధించబడింది. అది యిట్లు పిలువబడింది :

1. 'నా సంఘము' (మత్తయి 16:18). యేసు దాన్ని చెప్పాడు. గనుక అది ఆయన సంఘము.

2. సంఘము (అపొ. కా. 8:1). సంఘము అను పదము ఎక్లీషియా అను గ్రీకు పదమునుండి వచ్చినది. అంటే పిలువబడిన ఒక జనము, గుంపు అని యర్థము. ప్రభువుకు అట్టి జనము ఒకే ఒక్కటి యున్నది. వారు సంఘమని పిలువబడ్డారు.

దేవుని సంఘము (1 కొరి 1:2). ఇది యజమానుని సూచించు చున్నది. ఉదాహరణకు 'ఆనంద్ యిల్లు' అనగా ఆనంద్‌కు చెందిన యిల్లు అని యర్థము.

4. క్రీస్తు సంఘములు (రోమా 16:16). అనేక స్థానిక క్రీస్తు సంఘములనుగూర్చి లేఖకుడు అట్లు చెప్పాడు. అవి క్రీస్తుకు చెందినవని అది సూచించుచున్నది.

5. క్రీస్తు శరీరము (ఎఫెసీ 4:12). క్రీస్తుకుచెందిన శరీరము.

6. జీవముగల దేవుని సంఘము (1 తిమో 3:15). యిది యజమానుని సూచించుచున్నది.

7. జ్యేష్ఠుల సంఘము (హెబ్రీ 12:23). క్రీస్తు సువార్తను మొదట అంగీకరించిన జ్యేష్ఠుల, ప్రథమ ఫలముల సంఘము.

క్రీస్తు సంఘముల సభ్యులు సంఘమును లేఖనార్థమైన పదములతో సంబోధింతురు. మిగిలిన గుంపుల సంగతి యేమి? వారి సమావేశ స్థలముల ద్వారములపై చూచుటద్వారా దాన్ని నీవే కనుగొనగలవు. బైబిలులో కనబడని పేరులను నీవు అక్కడ చూస్తావు. భక్తిపరులమని చెప్పుకొనువారు వారివారి గుంపులకు బైబిలులో కనబడని పేర్లు పెట్టడం, ఆ పేర్లతో తాము పిలువబడడం వింతయైనది. అది దేవునికి, క్రీస్తుకు, బైబిలుకు అవమానత కాదా?

## III సభ్యులు పిలువబడిన విధానము

సభ్యులు కొన్ని ప్రత్యేకమైన నామములను ధరించినట్లు మనము కనుగొనగలము. అవేవనగా:

1. శిష్యులు (అపొ.కా. 11:26). నేర్చుకొనువారు, వెంబడించు వారు అని దీని యర్థము. అనేక జాతివాచకము గనుక వారెవరిని వెంబడించుచున్నారో తెలియజేయుట అవసరము. మనము యోహాను శిష్యులనుగూర్చి (మత్త 9:14), పరిసయ్యుల శిష్యులనుగూర్చి కూడ చదువగలము.

2. పరిశుద్ధులు (1 కొరి 1:2). వారు తమ గత పాపములనుండి రక్షించబడినందున, తమ జీవితంలో పరిశుద్ధముగా యున్నందున, క్రీస్తు సువార్తవలన ప్రత్యేకింపబడి ప్రతిష్ఠింపబడినందున ఇట్లు పిలువబడిరి.

3. దేవుని ప్రియులు (రోమా 1:2). దేవునిచే అమితముగా ప్రేమింపబడినవారు.

4. సహోదరులు (1 కొరి 15:6). ఈ పదము వారి ఒండొరుల సంబంధాన్ని తెలియజేయుచున్నది. మానవులు శారీరకంగాను, ఆయా క్లబ్బులలో సభ్యులుగాను క్రీస్తులో లేకుండాను సహోదరులు కాగలరు. గాని సంఘసభ్యులైతే క్రీస్తునందు సహోదరులు.

5. దేవుని కుమారులు (రోమా 8:14). దేవునితో వారికున్న సంబంధాన్నిబట్టి వారు అట్లు పిలువబడ్డారు.

6. దేవుని పిల్లలు (యోహా 3:1). దేవునితోయున్న సంబంధాన్ని సూచించుచున్నది.

7. దేవుని వారసులు (రోమా 8:17). వారు దేవునినుండి వారసత్వము పొందబోవుచున్నారని యిది సూచించుచున్నది.

8. రాజులైన యాజకులు, లేక యాజకులు (1 పేతురు 2:9). ప్రతి క్రైస్తవుడు "యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలమగు ఆత్మ సంబంధమైన బలుల నర్పించ" గలడు గనుక అతడొక యాజకుడు (1 పేతురు 2:5; హెబ్రీ 8:1,2). యేసుక్రీస్తు ప్రధాన యాజకుడు.

9. క్రైస్తవులు (అపో.కా. 11:26). అదొక సర్వనామము గనుక దాన్ని ప్రత్యేకంగా విపులపర్చే మాటలక్కరలేదు. క్రీస్తుకు రక్షింపబడినవాని సంబంధములను ఈ పేరు తెలియజేయుచున్నది.

i) అది పరిహాసంగా ఇయ్యబడినదని చెప్పుచు కొందరు ఈ పేరుయొక్క ప్రాముఖ్యతను స్వల్పం చేయ జూచారు. అయితే ఈ

పేరు దైవాధికారాన్నిబట్టి ఇయ్యబడింది. పవిత్రమైన యెషయా ఇట్లు చెప్పాడు:" జనములు నీ నీతిని కనుగొనును. రాజులందరు నీ మహిమను చూచెదరు. యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును" (యెషయా 62:2). అన్యజనులు మార్పుజెంది దేవుని నీతిని కనుగొనువరకు వారికి ఈ క్రొత్తపేరు ఇయ్యబడకూడదు. అపొ.కా. 10లో అన్యజనులు, కొర్నేలి అతని యింటివారు మార్పు జెందడాన్ని గూర్చి మనం చదువుతాం. ఆ తరువాత అధ్యాయములో "మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి" యని మనం చదువగలం (అపొ.కా. 11:26). ఇదొక క్రొత్త పేరు. అది అన్యజనులు దేవుని నీతిని కనుగొనిన తరువాత ఇయ్యబడెను. యెహోవా నియమించిన క్రొత్తపేరు ఇది కాకపోతే అదేమిటో మాకు దయచేసి తెలియజేయ గోర్తాను.

ii) పౌలు అగ్రిప్పరాజుకు బోధించిన తరువాత, రాజు "ఇంత సులభముగా నన్ను క్రైస్తవునిచేయ జూచుచున్నావే" యని ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చాడు (అపొ.కా. 26:28). ప్రతి మనుష్యుని క్రైస్తవుని చేయాలని పౌలు యత్నించాడు. చదువరీ, నీవు మరొకటి కావాలని పరిశుద్ధాత్ముడు కోరడంలేదు.

iii) పేతురు ఇట్లనుచున్నాడు: "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక ఆ పేరునుబట్టియే దేవుని మహిమ పరచవలెను" (1 పేతురు 4:16). వేరొక నామాన్ని ధరిస్తూ ఈ నామమున దేవుని మహిమ పరచలేము. ఇదొక నిశ్చయమైన ఆజ్ఞ. దానికి అవిధేయులైనవారు పాపమునుబట్టి అపరాధులు.

iv) ఆకాశమందు మనుష్యులలో ఇయ్యబడిన అనేక నామములున్నాయి గాని అపొ.కా. 4:12 చదువుము: "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ

పొందలేము". ఎంత భయంకరమైన హెచ్చరిక! నీవు దానిని వినుటకు ఇష్టపడుచున్నావా?

## IV అడ్డుగీత క్రైస్తవులు

ప్రభువు పనిలో క్రమపద్ధతి (Method) ని తప్పక వినియోగించాలి, కాని నేను మెథడిస్టును కాను. ఒక స్థానిక సంఘ పనిని పర్యవేక్షించుటకు అధ్యక్షులు (గ్రీకులో episcopos) తప్పక యుండాలి, గాని నేను ఎపిస్కోపేలియన్‌ను కాదు. సంఘముపై కాపుదల కాయుటకు పెద్దలు (గ్రీకులో presbytors) ఉండాలి, గాని నేను ప్రెస్బిటేరియన్‌ను కాదు. ప్రతి స్థానిక సంఘము (Congregration) స్వతంత్రము కలిగియున్నది, గాని నేను కాంగ్రిగేషనలిస్టును కాను. బాప్తిస్మం నీటిలో ముంచుటద్వారా జరగాలి గాని నేను బాప్టిస్టును కాను. క్రైస్తవులు పరిశుద్ధులుగా యుండాలి గాని నేను హోలినెస్ గుంపువాడను కాను. క్రీస్తు మరలా రాబోవుచున్నాడని నమ్ముదును, గాని నేను ఎడ్వంటిస్టును కాను. సంఘము సార్వజనికమైనది (Catholic) అని నమ్ముదును గాని నేను కేథలిక్కును కాను. పైన చెప్పిన వాస్తవాలను నమ్ముచున్నాను గనుక నేనొక "మెథడిస్టు-ఎపిస్కోపేలియన్ - ప్రెస్బిటేరియన్ - కాంగ్రిగేషనలిస్ట్ - బాప్టిస్ట్ - హోలినెస్ - కేథలిక్కు క్రైస్తవుడనని" పిలువబడాలని కొందరి యభిప్రాయము. ఇదొక భయంకర జంతువువలె అడ్డుగీతలు పెట్టబడిన చాల పెద్ద పేరు, గాని చాల అనవసరం. శిష్యులు క్రైస్తవులనబడిరని బైబిలులో మనం కనుగొంటాము. అయితే ఎవడును ఒక అడ్డుగీత పెట్టబడిన క్రైస్తవుడని పిలువబడినట్లు కనుగొనలేము. బైబిలులో 'కేథలిక్కు - క్రైస్తవుడని', 'లూథరన్ - క్రైస్తవుడని', ఈలాగ అడ్డుగీతలు పెట్టబడిన వారిని గూర్చి ఎక్కడా కనబడదు. ఇతరులు ఏ రకమైన పేర్లు పెట్టుకొన్నా సరే, నేను బైబిలు ప్రకారముండి క్రైస్తవుడనుగా మాత్రము యుండగోర్తాను. ★

# ఇది వింత కాదా?

## *(Isn't it Funny?)*

బైబిలులో ఒకటి రెండు అధ్యాయాలు ప్రతి దినం చదవడానికి బోలెడంత శ్రమ పడవలసి వస్తాది, గాని వార్తా పత్రికను మాత్రం తేలికగా చదివేస్తాం. ఇది వింత కాదా?

దేవుని నారాధించుటకు ఒక గంట సమయం వెచ్చించడం పెద్ద త్యాగంలా కనబడతాది, గాని గంటలతరబడి టీవీని, సినీమాలు చూస్తూ కూర్చుంటాం. ఇది వింత కాదా ?

దేవునికి కానుక యిచ్చేటప్పుడు ఇరవై రూపాయల నోటు పెద్దగా కనబడతాది, గాని బజారుకెళ్ళినప్పుడది చాల చిన్నగా కనబడతాది. ఇది వింత కాదా ?

నీ మిత్రులతో రాజకీయాలను చర్చించడం చాల సులభం, గాని క్రీస్తునందలి నీ విశ్వాసాన్ని గూర్చి చెప్పడం మాత్రం కష్టం. ఇది వింత కాదా ?

సువార్త కూటములకు హాజరవడం కష్టం గాని బుర్రకథలకు, డ్రామాలకు హాజరవడం సులభం. ఇది వింత కాదా ?

నీ పిల్లలకు బంతి ఆటను నేర్పించడం సులభం గాని వారికి ప్రార్థన చేయడం, సువార్తకు లోబడడం, ఆత్మీయంగా ఎదుగడం నేర్పుట కష్టం. ఇది వింత కాదా ?

నీ మిత్రులతో గంటలతరబడి కబుర్లు చెప్పుకోవడం సులభం గాని ప్రార్థనచేసి దేవునితో రెండు నిమిషాలు మాట్లాడడం కష్టం. ఇది వింత కాదా ?

ఈ సంగతులు మనల్ని ఎలా కనబరచుచున్నాయో యని నేనాలోచిస్తూ యున్నాను. ఇవి వింతగా యున్నాయని దేవుడనుకొనుచున్నాడంటావా ?

"మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీ కనుగ్రహింపబడునని" యేసుప్రభువు చెప్పాడు (మత్తయి 6:౩౩). నీవు దేనిని వెదకుచున్నావు ?

---

Regd. No. H/KD—45/KD. H.O.

*From*
**SATYA WAKKU**
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To
..............................
..............................
..............................
..............................